క్లుప్తంగా

ఉద్యాన పంటలపై సస్యరక్షణ చర్యలు

రౌతులపూడి: ప్రస్తుత కాలంలో రైతులు సాగు చేస్తున్న కొబ్బరి, జీడిమామిడి, పామాయిల్ వంటి ఉద్యాన పంటలపై సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఉద్యానవనశాఖ అధికారి పి.అరుణ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని రాఘవపట్నం గ్రామంలో ఉన్న రైతు భరోసా కేంద్రంలో రైతుల క్షేత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఉద్యాన, కొబ్బరి అభివృద్ధి సంస్థ, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ కొబ్బరి, జీడి మామిడి, పామాయిల్‌లో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించారు. అనంతరం కొబ్బరి అభివృద్ధి బోర్డు సంస్థ టెక్నికల్ అధికారి గోపి, ఆర్‌బీకే అధికారి వీరేంద్ర పాల్గొన్నారు.

రైతు కూలీ సంఘం నిరశన

జగ్గంపేట: జగ్గంపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద గుర్రంపాలెం సీలింగ్ భూములు పేదలకు పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం చేస్తున్న చేస్తున్న నిరాహార దీక్షలు మంగళవారం రెండోరోజుకు చేరాయి. పేదలకు భూములు పంపిణీ చేసి సమస్య పరిష్కరించే వరకు నిరాహార దీక్షలు కొనసాగిస్తామని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు తెలిపారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

తుని: స్థానిక రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న లాడ్జిలో పేకాట ఆడుతున్న 11 మందిని అరెస్ట్ చేశామని తుని పట్టణ సీఐ గీత రామకృష్ణ తెలిపారు. సోమవారం అందిన సమాచారం మేరకు ఉడిపి లాడ్జిలో తనిఖీలు నిర్వహించగా పేకాట ఆడుతున్న 11 మందిని అదుపులోకి తీసుకుని రూ.46,950 స్వాధీనం చేసుకున్నారు. లాడ్జి యాజమానులు అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రహదారి గుంతలు పూడ్చివేత



గోతులను పూడ్చుతున్న సిబ్బంది

సాక్షి ఇంపాక్ట్

తొండంగి: మండలంలోని గోపాలపట్నం నుంచి తొండంగి వెళ్లే రహదారిలో గుంతలను ఆర్‌అండ్‌బీ అధికారులు పూడ్చించారు. కొద్ది రోజుల క్రితం గోపాలపట్నం నుంచి రైల్వేస్టేషన్‌కు వెళ్లే రహదారిలో బైపాస్ రోడ్డు అండర్‌పాస్ వంతెనతోపాటు పలుచోట్ల గోతులు ఏర్పడ్డాయి. దీంతో ప్రమాదాలు జరుగుతుండటంతో గోతులను పూడ్చాలని ‘సాక్షి’లో వార్త ప్రచురితమైంది. రోడ్లు, భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా ఆదేశాల మేరకు ఆర్‌అండ్‌బీ అధికారులు అండర్ పాస్ బ్రిడ్జ్ వద్ద గోతులను పూడ్చేందుకు చర్యలు తీసుకున్నారు. గోపాలపట్నం మారుతీ షోరూమ్ సమీపంలోనూ గోతులను పూడ్చారు. దీంతో వాహనదారులు సంతోషం వ్యక్తం చేశారు.

మంచి పేరు తేవాలి

జగ్గంపేట: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చారని దానికి తగినట్లుగా వలంటీర్లు ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా పనిచేయాలని జగ్గంపేట మండల సచివాలయాల కన్వీనర్ బండారు రాజా అన్నారు. జగ్గంపేట మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా నియమించిన నలుగురు వలంటీర్లకు ఎంపీపీ అత్తులూరి నాగబాబుతో కలిసి నియామక పత్రాలను ఆయన అందజేశారు. వలంటీర్లతో మాట్లాడారు. వలంటీర్ల విధులు, బాధ్యతలను ఎంపీడీఓ వసంతకుమార్ తెలియజేశారు.

బాధితులకు మెరుగైన వైద్యం అందించండి

జగ్గంపేట: మామిడాడలో చెత్త కుప్పలో పేలుడు ఘటనలో గాయపడి మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లిన భాదితులను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు కాకినాడలో పరామర్శించారు. ఘటన ఎలా జరిగిందో అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాలా అండగా వుంటామని బాధితులకు ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యం అందించి బాధితులు త్వరగా కోలుకొనేలా చేయాలని ఆసుప్రతి వైద్యులకు సూచించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గోకవరం: మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌శాఖ ఏఈ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సబ్‌స్టేషన్‌లో బ్రేకర్ నిర్మాణ పనులతో పాటు, ఆర్‌అండ్‌ఆర్ కాలనీ, దేవీపట్నం కాలనీల్లో విద్యుత్ స్తంభాల నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు. దీని కారణంగా ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 వరకు గోకవరం, కృష్ణునిపాలెం, వెంకటాపురం, చిన్నూరు, రామన్నపాలెం, ఆర్‌అండ్‌ఆర్ కాలనీ, రాజుపాలెం, కొత్తపల్లి, కామరాజుపేట, గంగంపాలెం, ఠాకూరుపాలెం, సూదికొండ, జగన్నాథపురం భూపతిపాలెం, , శివరామపట్నం, , రంపయర్రంపాలెం, మల్లవరంపెంటపల్లి, వీరలంకపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని చెప్పారు.

చినుకు పడితే చీకటే..



పాదురుపాకలో ఒరిగిన విద్యుత్ స్తంభం



ఉత్తరకంచి-పాదురుపాక మార్గంలో సరుగుడు తోట మీదుగా ఉన్న విద్యుత్ లైన్

- వీడనంటున్న విద్యుత్ సమస్య
- అపాయకరంగా లైన్లు
- తరచూ సరఫరాకు అంతరాయం
- 20 గ్రామాల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

ప్రత్తిపాడు రూరల్: విద్యుత్ సమస్య అనేక గ్రామాలకు ఇప్పట్లో వీడేటట్టు కనిపించడం లేదు. గత ప్రభుత్వాల వైఫల్యం కారణంగా మండలంలోని ఉత్తరకంచి సబ్ స్టేషన్ పరిధిలోని 20 గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు తరచూ అంతరాయం కలగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరడంతో స్తంభాలు నేలకు ఒరిగిపోతున్నాయి. దీంతో 11 కేవీ విద్యుత్ వైర్లు నేలకు దగ్గరగా వేలాడుతున్నాయి. ఏ క్షణంలో ఏ ముప్పు వాటిల్లుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

ఉత్తరకంచి సబ్ స్టేషన్ పరిధిలోని పెద్దిపాలెం, పాదురుపాక, పాండవులపాలెం, గజ్జనపూడి, శరభవరం తదితర గ్రామాల్లో విద్యుత్ తీగలు చేతికందేలా వేలాడుతున్నాయి. విద్యుత్ స్తంభాలూ శిథిలావస్థకు చేరాయి. కొన్నిచోట్ల విద్యుత్ స్తంభాలు ఒరిగిపోయాయి. తీగలు చెట్ల కొమ్మలకు తాకడంతో తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతోంది. తద్వారా ఈ ప్రాంత ప్రజలు నిత్యం సాగు, తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది.

గాలి వీస్తే అంతే..

ప్రత్తిపాడు మండలంలోని దాదాపు 20 గ్రామాలకు నిరంతర విద్యుత్ సరఫరా నేటికీ కలగానే ఉంది. గాలి వీచినా, వర్షం కురిసినా, చిన్న అవాంతరం ఎదురైనా ఆయా ప్రాంతాలు చీకట్లో మగ్గాల్సిందే. దీంతో ఆయా గ్రామాల ప్రజలు ఏళ్ల తరబడి అవస్థలు పడుతూనే ఉన్నారు. ఈ సమస్యపై అధికారులకు ఎంత మొత్తుకున్నా ప్రయోజనం ఉండడం లేదన్న విమర్శలున్నాయి. స్థానిక శాంతిఆశ్రమం కేంద్రంగా సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తే, దీనికి శాశ్వత పరిష్కారం లభిస్తుందని వారు చెబుతున్నారు.

శాంతిఆశ్రమంలో సబ్‌స్టేషన్ ఉండాలి

ఉత్తరకంచితో పాటు శాంతిఆశ్రమంలోనూ సబ్ స్టేషన్ ఏర్పాటు అవసరాన్ని గుర్తించి.. గతంలో స్థలం కేటాయించినా పనులు మాత్రం జరగలేదు. ఉత్తరకంచి నుంచి శాంతిఆశ్రమం ఫీడరు ద్వారానే తాడువాయి, దోపర్తి, బవురువాక, పాండవులపాలెం, గజ్జనపూడి, శరభవరం, వాకపల్లి, పోతులూరు, పాదురుపాక, చింతలూరు, శాంతిఆశ్రమం, వెంకటనగరం, తోటపల్లి, యాజే పురం, కొత్తూరు తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా జరుగుతోంది. వాకపల్లి కొండల్లోంచి శంఖవరం మండలం వజ్రకూటం గ్రామానికీ ఇదే లైను. వీటి పరిధిలో సరుగుడు తోటలు, ఎత్తయిన చెట్లు ఉంటాయి. చిన్నపాటి గాలి వీచినా, కొమ్మ తెగిపడినా సరఫరా నిలిచిపోతుంది. పాదురుపాక, ఉత్తరకంచి మధ్య తరచూ లైన్లు తెగిపోతుంటాయి. ఇక్కడ గృహావసరాలకే కాకుండా వ్యవసాయ కనెక్షన్లు ఎక్కువే. ఆయిల్‌పాంతో పాటు ఉద్యాన పంటలు సాగవుతున్నాయి. ఈ ప్రాంతంలో నిరంతర విద్యుత్ సరఫరా ఎంతో కీలకం.

తరచూ విద్యుత్‌కు అంతరాయం

ఏ మాత్రం వాతావరణం మారినా శాంతిఆశ్రమం ఫీడరు పరిధి గ్రామాల్లోని ప్రజలే కాకుండా సిబ్బంది సైతం ఇబ్బంది పడుతున్నారు. కరెంటు ఎప్పుడు పోతుందో తెలియదు. ఎక్కడ అవాంతరం ఉందో కనుక్కోవడానికి సిబ్బంది తోటల వెంట పరుగులు తీయాల్సి ఉంటుంది. విద్యుత్ తీగలకు అవరోధంగా ఉన్న సరుగుడు, ఇతర చెట్లను తొలగించడమూ వివాదాలకు దారితీస్తోంది.

విద్యుత్ సమస్యను పరిష్కరించాలి



శాంతిఆశ్రమం పరిసర గ్రామాల్లో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉంది. విద్యుత్ సరఫరాకు తరచూ అంతరాయం కలగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. శాంతిఆశ్రమంలో కేంద్రంగా సబ్ స్టేషన్ ఏర్పాటు చేసి, స్థానిక ప్రజలకు మెరుగైన విద్యుత్‌ను అందించాలి. ప్రస్తుతం విద్యుత్ అవాంతరాలను పరిష్కరించాలి.

– నడిగట్ల త్రిమూర్తులు, సర్పంచ్, యాజే పురం

సమస్య పరిష్కారానికి చర్యలు



శాంతిఆశ్రమంలో సబ్ స్టేషన్ ఏర్పాటుకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం. ఇది పూర్తయితే కొంతకాలంగా 20 గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్య పరిష్కారవవుతుంది. సరుగుడు తోటల మధ్య నుంచి విద్యుత్ లైన్ వెళ్లడం వల్ల ప్రతికూల పరిస్థితుల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతోంది. వెంటనే పరిష్కరిస్తున్నాం.

– ఎం రాజశేఖరం, డీఈఈ, ప్రత్తిపాడు

సీఎం జగన్ దృష్టికి తాళ్లూరు లిఫ్టు సమస్య

జగ్గంపేట: తాళ్లూరు ఎత్తిపోతల పథకం పనిచేయక పోవడం వల్ల జగ్గంపేట మండలంలో వేలాది ఎకరాలలో వరిపంట దెబ్బతిని రైతులు నష్ట పోవడం బాధాకరమని, ఈ సమస్యను ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళతానని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ నేత తోట నరసింహం అన్నారు. జగ్గంపేట మండలం రాజపూడిలో ఎండిపోయిన వరి పొలాలను రైతులతో కలిసివెళ్లి మంగళవారం ఆయన పరిశీలించారు. ఖరీఫ్ నాటికి తాళ్లూరు ఎత్తిపోతల పథకం మళ్లీ వినియోగంలోకి వచ్చేలా కృషి చేస్తానని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. గ్రామంలో నంగన నానీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా తోట వచ్చారు. గ్రామంలో ఇంటి స్థలాలు, పెన్షన్లు, ఇతర సమస్యల గురించి చర్చించారు. తోట రాంజీ, వైఎస్సార్ సీపీ సీనియర్ నేతలు అత్తులూరి సాయిబాబు, తోట అయ్యన్న, నకిరెడ్డి విష్ణు పాల్గొన్నారు.

అంతర పంటలకు ప్రాధాన్యమివ్వండి

శంఖవరం: ఉపాధి హామీ పథకం ద్వారా అంతర పంటలకు ప్రాధాన్యం కల్పించాలని సిబ్బందికి డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి సూచించారు. స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్‌లు, టెక్నికల్ అసిస్టెంట్‌లతో సమావేశం అయ్యారు. ఆమె మాట్లాడుతూ చెరువుల్లో పూడిక తీసి, మామిడి, జీడి మామిడి, తోటల్లో చెట్లకు ఇరువైపులా పాలీలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి కూలీకి ఉపాధి హామీ ద్వారా పని కల్పించాలన్నారు. నూతనంగా నిర్మించిన సచివాలయాల్లో ఫీల్డ్ అసిస్టెంట్‌లకు ప్రత్యేక గది ఏర్పాటు చేస్తారన్నారు. ఎంపీడీఓ జి.శివరామకృష్ణ, డ్వామా ఏపీడీ రమేష్, ఏపీఓ రాజగోపాల్ పాల్గొన్నారు.

డి.పట్టా భూములపై సంపూర్ణ హక్కులు

తుని రూరల్: దేశంలో మరెక్కడా లేని విధంగా డి.పట్టా భూములపై లబ్ధిదారులకు సంపూర్ణ హక్కులు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికే దక్కిందని ఎంపీపీ డాక్టర్ బొప్పన రాము అన్నారు. మంగళవారం తుని మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ ఎల్.శివకుమార్ ఆధ్వర్యంలో డి.పట్టాదారులకు జిరాయితీ హక్కు పత్రాలు, పోడుభూమి దారులకు డి.పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ దశాబ్దాలుగా పోడు భూముల్లో సాగు చేస్తున్నా సాగుదారులకు సంపూర్ణ హక్కులు లేకపోవడంతో పేదలు గానే మిగిలిపోయారన్నారు. దీంతో తరాలు మారినా ఆయా కుటుంబాల తలరాతలు మారలేదన్నారు. అటువంటిది 30 నుంచి 40 సంవత్సరాల సమస్యను ముఖ్యమంత్రి పరిష్కరించారన్నారు. దీంతో వందలాది కుటుంబాలకు ప్రయోజనం దక్కుతుందన్నారు. హక్కులు పొందిన పోడు భూమి సాగుదారులు బ్యాంకుల నుంచి నేరుగా పంట రుణాలు పొందవచ్చని, వారసులకు సులభంగా బదిలీ చేసుకోవచ్చన్నారు. అవసరమైతే పక్కనున్న జిరాయితీ భూముల ధరలకు ఈ భూములు విక్రయించుకునే సౌలభ్యం కలుగుతుందన్నారు. తొలి విడతలో ఆరు గ్రామాలకు చెందిన 136 మంది డి.పట్టాదారులకు 141.70 ఎకరాలపై సంపూర్ణ హక్కు పత్రాలు, 28మందికి 20.62 ఎకరాలకు డి.పట్టాలను పంపిణీ చేశారు. ఏఎంసీ చైర్మన్ మాకినీడి బాబు, జేసీఎస్ ఇన్‌చార్జి సకురు నాగేంద్ర నెహ్రూను సత్కరించారు. వైస్ ఎంపీపీ చోడిశెట్టి సత్యనాగేశ్వరరావు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చోద్రాజు రాంబాబు రాజు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు దుంగల నాగేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు పోతల రమణ, ఎంపీడీఓ పి.రవికుమార్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కొండ పోడు పట్టాల పంపిణీ

శంఖవరం: మండలంలోని పలు గ్రామాల రైతులకు 309 కొండ పోడు పట్టాలు తహసీల్దార్ కె.సుబ్రహ్మణ్యం అందజేశారు. జి.కొత్తపల్లి, కొండెపూడి, శంఖవరం, నెల్లిపూడి, పి.మల్లాపురం, శృంగధార, గౌరంపేట తదితర గ్రామాల రైతులు పంటలు సాగు చేసుకునే విధంగా ఈ పట్టాలు ఉపయోగపడతాయన్నారు. రైతులకు పట్టాలు అందించడం ద్వారా భూములపై శాశ్వత హక్కు కల్పిస్తామన్నారు. ఈ పట్టాలు రైతుల జీవనోపాధికి ఆధారం అన్నారు. బడుగు బలహీన వర్గాలను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామన్నారు. పట్టాదారులు భూముల సాగుతో పాటు క్రయ విక్రయాలకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. డీటీ శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ కాకినాడ జిల్లా అధ్యక్షుడు ఈగల అప్పారావు, సర్పంచ్‌లు ఈగల విజయదుర్గ, రామిశెట్టి ఏసుబాబు, వీఆర్వోలు ప్రసాద్, చందు పాల్గొన్నారు.



డి.పట్టాలతో లబ్ధిదారులు

భూరక్ష పత్రాల అందజేత

తొండంగి: బెండపూడిలో మంగళవారం 220 మందికి శాశ్వత భూహక్కుపత్రాలను వైస్ ఎంపీపీ నాగం గంగబాబు అందజేశారు. 2003లో అప్పటి ప్రభుత్వం 220 మందికి పట్టాలిచ్చింది. ఆ భూములపై లబ్ధిదారులకు హక్కులు లేకపోవడంతో ప్రభుత్వం జగనన్న శాశ్వత భూరక్ష పథకంలో శాశ్వత హక్కులు కల్పిస్తూ ఉత్తర్వులిచ్చింది. తహసీల్దార్ జి.సుబ్రహ్మణ్యం, ప్రజాప్రతినిధుల సమక్షంలో 220 మందికి పత్రాలను అందజేశారు. పేదలకు భూములపై హక్కులు కల్పించడం చారిత్రాత్మకమని గంగబాబు అన్నారు. పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గాబు రాజు, వ్యవసాయ సలహామండలి చైర్మన్ మద్దుకూరి సత్యనారాయణచౌదరి, సర్పంచ్ ఏలేటి దుర్గాదేవి, పార్టీ మండల యూత్ కన్వీనర్ ఆరుమిల్లి ఏసుబాబు పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి పూలే



తునిలో పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న మున్సిపల్ చైర్మన్ సుధారాణి

తుని: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతీరావు పూలే అని మున్సిపల్ చైర్మన్ ఏలూరి సుధారాణి అన్నారు. పూలే 133వ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక పార్కుసెంటర్లో ఉన్న విగ్రహానికి వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి ఆమె పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సుధారాణి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, సంఘ సంస్కరణకు జ్యోతిరావు పూలే ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు రేలంగి రమణాగౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పామర్తి మహేష్, కౌన్సిలర్లు, పట్టణ ఐక్యవేదిక సభ్యులు పాల్గొన్నారు.

తుని రూరల్: వెనుకబడిన తరగతుల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావుపూలేకు పలువురు నాయకులు, అధికారులు నివాళులు అర్పించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో 133వ వర్ధంతిని పురస్కరించుకుని పూలే చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఎంపీపీ డాక్టర్ బొప్పన రాము, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు దుంగల నాగేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు పోతల రమణ సర్పంచ్‌లు అత్తి నాగరాజు, కటారి సుబ్బారావు, తమరాన శ్రీనివాసరావు, ఎంపీడీఓ రవికుమార్, తహసీల్దార్ శివకుమార్ పాల్గొన్నారు.

జగ్గంపేట: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని వైఎస్సార్ సీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం అన్నారు. జగ్గంపేట మండల పరిషత్ కార్యాలయంలోను, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, వివేకానంద విద్యాసంస్థలలో జరిగిన పూలే వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పూలే ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వండి

తుని: బడుగు, బలహీన, ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోన్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఏలూరి సుధారాణి కోరారు. మంగళవారం 11,13 వార్డులకు సంబంధించి శాంతినగర్ సచివాలయం వద్ద ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించి, వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేసి, నాలుగున్నర ఏళ్లలో జరిగిన సంక్షేమ అభివృద్ధి వివరాలతో కూడిన ఫ్లెక్సీని ఆవిష్కరించారు. గొల్ల అప్పారావుసెంటర్లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం తుని నియోజకవర్గం అధ్యక్షుడు ఏలూరి బాలు, జేసీఎస్ కన్వీనర్ పామర్తి మహేష్, తుని పట్టణశాఖ పార్టీ అధ్యక్షుడు రేలంగి రమణాగౌడ్, గాంధీసత్రం చైర్మన్ అనిశెట్టి సూర్యచక్రరెడ్డి, వెంకటేశ్వర స్వామి ఆయల కమిటీ చైర్మన్ అన్నవరం శ్రీను, పలువురు కౌన్సిలర్లు, నాయకులు, గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

2, 3 తేదీల్లో ఓటరు నమోదు శిబిరాలు

ప్రత్తిపాడు: శాసనసభా నియోజకవర్గ పరిధిలో డిసెంబర్ 2, 3 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్టు బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, నియోజకవర్గ ఎన్నికల ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఎ.శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం వివిధ రాజకీయ పార్టీ నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ అర్హత గల యువతీ యువకులు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేయనున్న ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాల్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. 67 పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఓటరు జాబితా ప్రకారం గుర్తించిన ఫొటో సారూప్య ఎంట్రీలు (ఫొటో సిమిలర్ ఎంట్రీస్ పీఎస్ఈ), డెమోగ్రఫికల్ సారూప్య ఎంట్రీలు (ఫొటో సారూప్య ఎంట్రీలు-డీఎస్ఈ)లను రాజకీయ పార్టీల నాయకులకు వివరించారు. ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో 488, ఏలేశ్వరం మండలంలో 241, ప్రత్తిపాడు మండలంలో 834, శంఖవరం మండలంలో 923, రౌతులపూడి మండలంలో 528 వెరసి 3,014 మంది ఓటర్లు వేరే పోలింగ్ బూత్, వేరే మండలంలో గ్రామాలలోని ఓటరు జాబితాలో నమోదయ్యారు. వీరికి ఎక్కడ ఓటు హక్కు కావాలో తెలియజేయాలంటూ రిజిస్టరు పోస్టులో నోటీసులు జారీ చేశామన్నారు. ప్రత్తిపాడు, రౌతులపూడి తహసీల్దార్లు పీవీవీ గోపాలకృష్ణ, బి.భీమారావు, డిప్యూటీ తహసీల్దార్ (ఎన్నికల) టి.శ్రీనివాసరావు, వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ శేరు కృష్ణ, వివిధ పార్టీల నాయకులు శింగిలిదేవి సత్తిరాజు, ధరణాకోట శ్రీను, కొండలపల్లి శ్రీనివాసు, మదినే బాబ్జి పాల్గొన్నారు.

క్రీడా ప్రతిభను వెలికితీయడమే లక్ష్యం

కోటనందూరు: గ్రామీణ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడేలా తయారు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ‘ఆడుదాం..ఆంధ్రా’ క్రీడా పోటీలను నిర్వహించనుందని ఎంపీపీ లగుడు శ్రీనివాసు అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనరు చింతకాయల చినబాబుతో కలిసి ఆయన ఆడుదాం ఆంధ్రా కిట్లను సచివాలయాలకు పంపిణీ చేశారు. ఎంపీడీఓ సుబ్రహ్మణ్యశర్మ మాట్లాడుతూ ప్రతి సచివాలయానికి టెన్నికాయిట్ రింగులు 2, వాలీబాల్ మగవారికి 2, ఆడపిల్లలకు 1, నెట్ ఒకటి, షటిల్‌బ్యాట్లు 6, కాక్‌లు 3, షటిల్ నెట్, క్రికెట్ కిట్లు చొప్పున ఇచ్చామన్నారు. ఏఎంసీ మండలాధ్యక్షుడు సుర్ల రాజు, వైఎస్సార్ సీపీ నాయకులు నారాయణరాజు, మాణిక్యలరావు పాల్గొన్నారు.

క్రియా పోటీల్లో ప్రతిభ

తుని: ఈ నెల 25, 26 తేదీల్లో కాకినాడ జేఎన్‌టీయూలో జరిగిన క్రియా (రాష్ట్ర స్థాయి బాలల పండగ) అంతర పాఠశాలల సాంస్కృతిక పోటీల్లో స్థానిక శ్రీప్రకాష్ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా నిర్వహించిన లఘు నాటికలు, శాస్త్రీయ, జానపద నృత్యాలు, సంగీతం, బృంద గానం, విచిత్ర వేషధారణ, స్టోరీ టెల్లింగ్, వ్యాసరచన, చిత్రలేఖనం, మట్టితో బొమ్మలు చేయడం, మోడల్ మేకింగ్, ప్రాజెక్టు వర్క్, సైన్స్ ప్రయోగాలు తదితర పోటీల్లో తమ విద్యార్థులు 96 మంది ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుపొందారని విద్యాసంస్థల అధినేత సీహెచ్‌వీకే నరసింహారావు తెలిపారు.

సంక్షేమ పథకాల అమలు వైఎస్సార్ సీపీకే సాధ్యం

- ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు
- ఎస్టీ రాజాపురంలో వై ఏపీ నీడ్స్ జగన్

గండేపల్లి: సంక్షేమ పథకాల అమలు వైఎస్సార్ సీపీకే సాధ్యమని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు తెలిపారు. మండలంలోని ఎస్టీ రాజాపురంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు రూపకల్పన చేసిన పథకాలను ప్రతి లబ్ధిదారునికి అందజేయడంతోపాటు పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నట్టు వివరించారు. గత ప్రభుత్వాలు మాటల ప్రభుత్వాలని ఈ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని, ప్రజల యోగక్షేమాలే ముఖ్యమని భావించి ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా వైద్య సేవలను ప్రజల ముంగిటకు తీసుకువచ్చిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదని అన్నారు. రేషన్ బియ్యం , పింఛన్ వంటి ఎన్నో సౌకర్యాలను కల్పించినట్టు తెలియజేశారు. ముందుగా పార్టీ జెండాను, ప్రభుత్వ పథకాల బోర్డును ఆవిష్కరించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ చలగళ్ల దొరబాబు, జెడ్పీటీసీ సభ్యురాలు పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు, వైస్ ఎంపీపీ కుంచె రాజా, ఏఎంసీ చైర్మన్ జనపరెడ్డి బాబు, జేసీఎస్ మండల కన్వీనర్ తాళ్లూరి మధు, గండేపల్లి సొసైటీ అధ్యక్షుడు కేతిన బాబి, గ్రామస్తులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే సీఎంగా జగన్ మళ్లీ కావాలని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు శిడగం వెంకటేశ్వరరావు అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మంగళవారం పట్టణంలోని 10వ వార్డులో నిర్వహించారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. అన్నివర్గాలకు న్యాయం చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. తొలుత సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాసరావు, పార్టీ నాయకులు అలమండ చలమయ్య, పైల విజయ్‌కుమార్, కోరాడ ప్రసాద్, కడింశెట్టి వాసు, వాడపల్లి శ్రీను, తొండారపు రాంబాబు, వాగుబలరామ్, పాల్గొన్నారు. పెద్దనాపల్లి గ్రామంలో పార్టీ మండల అధ్యక్షుడు అడపా పార్థసారథి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకులు నీరుకొండ సత్యనారాయణ, గొల్లపల్లి కాశీవిశ్వనాథ్, సర్పంచ్ బుద్ధా సూర్యప్రకాశ్, అల్లం ఆదినారాయణ, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.



ఎస్టీ రాజాపురంలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చంటిబాబు



ధర్మవరంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు



పెద్దనాపల్లిలో సంక్షేమ బోర్డు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



హంసవరంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో జెండాను ఎగరవేస్తున్న ఎంపీపీ, నాయకులు

ప్రత్తిపాడు రూరల్: ప్రజల చెంతకు ప్రభుత్వ పాలన తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్, వైఎస్సార్ సీపీ జేసీఎస్ మండల ఇన్‌చార్జి రామిశెట్టి చినబాబు అన్నారు. మండలంలోని ధర్మవరంలో మంగళవారం ‘ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి (వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సచివాలయంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల బోర్డును, గ్రామంలోని ప్రధాన కూడలిలో వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఏపీ సాహిత్య అకాడమీ డైరెక్టర్ మారిశెట్టి శివకుమార్, ఆ పార్టీ మండల కన్వీనర్ పంచాది వీరబాబు ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గడప గడపకూ వెళ్లి నాలుగున్నరేళ్లలో చేకూరిన లబ్ధిని వివరించారు. గ్రామ సర్పంచ్ బెంతుకుర్తి సుశీల, ఎంపీటీసీ సభ్యురాలు జువ్వల సుజాత, సొసైటీ చైర్మన్లు చెక్కపల్లి సత్తిబాబు, కొప్పన గంగారావు, ఏఎంసీ వైస్ చైర్మన్ శేరు కృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు బెహరా దొరబాబు, రాపా గుర్రాజు, పినిశెట్టి ప్రకాష్, గుడాల వెంకటరత్నం, జువ్వల బాబులు, కిల్లాడి బాబ్జి పాల్గొన్నారు.

రౌతులపూడి: గ్రామాల్లోని అన్ని వర్గాల నిరుపేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ప్రత్తిపాడు మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ జిగిరెడ్డి రమణమ్మ అన్నారు. మండలంలోని పారుపాకలో మంగళవారం ‘రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే’ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో గడిచిన నాలుగున్నర ఏళ్ల కాలంలో సచివాలయ పరిధిలో అందించిన వివిధ సంక్షేమ పథకాలు, పలు అభివృద్ధి పనులకు సంబంధించి స్థానిక సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డును సందర్శించారు. అనంతరం రామాలయం వద్ద ప్రధాన రహదారిలోని వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. గ్రామంలో పర్యటించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలు అన్నీ కొనసాగలంటే జగన్‌మోహన్ రెడ్డిని మరొక్కసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు సాయి, పార్టీ మండల కన్వీనర్ జిగిరెడ్డి శ్రీను, సర్పంచ్‌లు పక్కుర్తి లక్ష్మి, లంక సుజాత, ఎంపీటీసీ సభ్యురాలు గెద్దం వెంకటలక్ష్మి, పక్కుర్తి జయబాబు, గెద్దం దివాణం పాల్గొన్నారు.

కోటనందూరు: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎంపీపీ లగుడు శ్రీనివాసు అన్నారు. మంగళవారం మండలంలోని కాకరాపల్లిలో వ్యవసాయ సలహా మండలి రాష్ట్ర డైరెక్టర్ లంక ప్రసాద్ ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ శ్రీనివాసు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్, మంత్రి దాడిశెట్టి రాజాలను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సంక్షేమ పథకాల జాబితా, వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనరు చింతకాయల చినబాబు, ఈఓపీఆర్డీ అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

తొండంగి: పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా జరిగిన మేలు కొనసాగాలంటే ఏపీకి మళ్లీ సీఎంగా జగన్ కావాలని వైస్ ఎంపీపీ నాగం గంగబాబు అన్నారు. మంగళవారం తొండంగి మండలం బెండపూడిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ పేదల ఆర్థికాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. గ్రామంలో సంక్షేమ పథకాల ప్రదర్శన బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు.పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గాబు రాజు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మద్దుకూరి వీరవెంకట సత్యనారాయణచౌదరి (పెద్దబ్బు) పార్టీ మండల యూత్ కన్వీనర్ ఆరుమిల్లి ఏసుబాబు, నాయకులు అంగులూరి సుశీల, దడాల విజయ్, మద్దుకూరి వెంకటరామయ్యచౌదరి (చిన్నబ్బు) పాల్గొన్నారు.

తుని రూరల్: మండలంలోని హంసవరంలో సర్పంచ్ రాయి మేరీఅవినాష్ ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథులుగా పెరిక డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పురుషోత్తం గంగాభవానీ, ఎంపీపీ డాక్టర్ బొప్పన రాము, వైస్ ఎంపీపీ చోడిశెట్టి సత్య నాగేశ్వరరావు, జేసీఎస్ ఇన్‌చార్జ్ సకురు నాగేంద్ర నెహ్రూ పాల్గొన్నారు. సచివాలయంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫ్లెక్సీని ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఎగరవేసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చోద్రాజు రాంబాబురాజు, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గంటా చక్రరావు, మండల అధ్యక్షుడు దుంగల నాగేశ్వరరావు, పోతల రమణ పాల్గొన్నారు.

జగ్గంపేట: సచివాలయం2లో వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. పార్టీ జెండాను మండల సచివాలయాల కన్వీనర్ బండారు రాజా ఆవిష్కరించారు. పథకాలు, లబ్ధిదారుల వివరాలు తెలిపే డిస్‌ప్లే బోర్డును ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం, ఈవోపీఆర్డీ కొండలరావు, పంచాయతీ ఈఓ గణేష్‌బాబు పాల్గొన్నారు.